NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం

4 -11-2024





## మౌలిక సమస్యలు ఏర్పాటు చేయాలని కోరిన గ్రామస్తులు



**ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రెకులపాడు గ్రామం లో మా పేటలో మౌలిక సమస్యల పరిష్కారం చేయాలని కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మా దళితపేట ఇళ్ల పైనుండి 11 కెవి కరెంటు విద్యుత్తు లైను తొలగించాలని డ్రైనేజీలు నిర్మించాలని డ్రైనేజీలు పూడుకు తీయాలని తదితర సమస్యలపై ఈరోజు పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు వారి క్యాంప్ ఆఫీసులో పై సమస్యలపై మెమోరాన్ని ఇవ్వడం జరిగింది. కెవిపిఎస్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ బుట్టాయిగూడెం రాజీవ్ నగర్ కాలనీ గ్రామ కమిటీ సభ్యులు పిటిషన్ ఇవ్వటం జరిగింది ఎమ్మెల్యే స్పందించి మీ సమస్యలు వెంటనే మీ సమస్యల్ని పరిష్కరిస్తాను 11 కేవీ లైను పంచాయతీ డ్రైనేజీ శుభ్రం చేపిస్తానని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు బి మంగ కుమారి బాలు వెంకాయమ్మ మార్తమ్మ లుసమ్మ బి సుజాత పి మందాకిని ఎం మేరీ తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నాటక సమాజాల సమాఖ్య ఎన్నిక





**ముదిగొండ, నీలగిరి వార్త నవంబర్ 3.**

తెలంగాణ నాటక సమాజాల సమస్య రాష్ట్ర కార్యవర్గానికి అనుబంధంగా ఖమ్మం జిల్లా సమాఖ్య ఎన్నికలు ఆదివారం స్థానిక జిల్లా బాలభవన్ లో ఎన్నిక ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బరాజు సారధ్యంలో జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడిగా ముల్లంగి గాబ్రియల్, ప్రధాన కార్యదర్శిగా వనం అప్పాజీ, ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన బొడ్డు బొందయ్య ఉపాధ్యక్షులుగా సంయుక్త కార్యదర్శిగా గుడిమెట్ల రామారావు, బూసిరెడ్డి ప్రచార కార్యదర్శిగా వై.రాజేశ్వరరావు కోశాధికారిగా ఖాదర్ బాబు ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులుగా కుటుంబ ప్రసాద్ తాటికొండ నరసింహారావు గౌరవ సలహాదారులుగా కంచి దయానంద భూషణ్ ముక్తి భాస్కరరావు హెచ్ఎల్వి ప్రసాద్ బాబు ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా నాటక కళారంగాన్ని సజీవంగా ఉంచడానికి భావితరాలకు నాటక కలను అందించడానికి సమాఖ్య కృషి చేస్తుందని నూతన కమిటీ తెలియజేసింది.

## అయినముక్కలు ఎస్సీ పాలెంలో టిడిపి సభ్యత్వ నమోదు




**పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 3.**

పెద్ద దోర్నాల మండలం ఎస్సీ పాలెం లో తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శనం. ఏసేపు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శనం ఏసేపు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు, దోర్నాల మండలంలోని ఆ అయిన ముక్కల ఎస్సీ పాలెం లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## కోసిగి టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమనికి రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం నీలగిరి వార్త (3 నవంబర్)**

మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్ లోని టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చింతలగేని నర్సిరెడ్డి నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమనికి హాజరైన తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘ వేంద్ర రెడ్డి కౌతాళం మండల సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ,కోసిగి మండలం నాయకులు ముత్తురెడ్డి పల్లెపాడు రామిరెడ్డి చుడి సురేష్ నాయుడు తోవి రామకృష్ణ నడిగినేని అయ్యన్న అరివిలి వీరేష్ పాల్గొని నర్సిరెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు . అనంతరం నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమానికి హాజరైన ఇంచార్జ్ మండల నాయకులను టౌన్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చుడి శివ, కోసి గయ్య, సొట్టయ్య, మాలపల్లి లక్ష్మన్న,లక్కే గోవిందు, పోతుల వీరారెడ్డి,ఐరన్గల్ బసవ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

**సకల ఉద్యోగుల వనసమారాధనలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు**

**రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**









**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:**

ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని,పఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన డీఏలను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా,పఔరి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు. గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంత మంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు.

**ఉద్యోగుల స్పష్టమైన తీర్పే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూపఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుం దని అన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్డు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని, బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని, పేద ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

**ఉద్యోగుల గురించి ఆలోచించే ప్రభుత్వం ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి**

ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశిష్టంగా అలరించాయి. జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి.ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవర కొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతిని ధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో రాష్ట్రం: ఎమ్మెల్యే కోట్ల

**టిడిపి నేత మల్కాపురం నాగిరెడ్డి పరామర్శించిన కోట్ల**





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( 3 నవంబర్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు గౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో హెచ్.బి.ఎస్ కాలనీ నందు నివాసం ఉండుచున్న టిడిపి సీనియర్ నాయకులు,సింగిల్ విండో మాజీ చైర్మన్ మల్కాపురం నాగిరెడ్డిని పరామర్శించారు.ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి నాయకులు, కోట్ల వర్గీయులు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా "కోట్ల" మాట్లాడుతూ... చంద్రబాబు అభివృద్ధి సంక్షేమమును రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి వైపు పరిగెడుతున్నారని తెలిపారు. గత పాలనలో వెనుతిరిగిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తున్నాయని, దుబారా ఖర్చుకు పోకుండా చంద్రబాబు పారదర్శక పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక పింఛన్లను పెంచి పింఛన్ల పండుగ తీసుకురావడమే కాకుండా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని మహిళలకు దీపావళి కానుకగా అందించారని గుర్తు చేశారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి గుంతలు లేని రోడ్లగా చేసేందుకు నిన్నటి దినమున గుంతలు లేని ఏపీ మిషన్ కు సీఎం శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, ముగతి వీరారెడ్డి, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కేటి మల్లికార్జున, ఎమ్మిగనూరు మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మదిరే పీర్ భాష, కే.ఎం.డి అబ్దుల్ జబ్బర్, టిడిపి ఎమ్మిగనూరు మండలం నాయకులు కె.తిమ్మాపురం బోయ కురుమన్న, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, నడువులయ్య, కె. తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు బి.జి.చంద్రన్న, డాక్టర్ సోమప్ప,మార్కు, కడివెల్ల బడే సాబు, పట్టణ ఎస్సీ కాలనీ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప,యస్.సాల్మన్, అల్వాల ప్రసాద్, జాలవాడి ఏసన్న తదితరులు పాల్గొన్నారు.



# పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లుచున్న ముస్లిం సోదరులను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ నీలగిరి 03:**
జహీరాబాద్ పట్టణానికి చెందిన వి6 సీనియర్ జర్నలిస్ట్ అయూబ్ ఖాన్, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ చాంద్ లు నేడు పవిత్ర ఉమ్రా యాత్ర కు బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు వారిని శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ఉమ్రా యాత్రకు వెళ్తున్న మీరు స్థానిక ముస్లిం సోదరులందరి తరపున దర్శనం చేసుకొని అల్లహ దయతో జహీరాబాద్ ప్రాంత ప్రజలు శాంతిగా ఉండాలని కాంక్షించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకోవాలని వారితో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, అలి, జుబేర్, పెద్దగొల నారాయణ, వహీద్, జాకీర్, ఫయాజ్, ఫాహిమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాస్టీన్ హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఎన్నిక



**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 4**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం జిల్లా అధ్యక్షులు దర్శనం రాములు ఆధ్వర్యంలో మాస్టీన్ హక్కుల పోరాట సమితి మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా నాగెల్లి నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది మండల ఉపాధ్యక్షులుగా బత్తిని ప్రభాకర్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎబిసిడి వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చు అని తీర్పు ఇవ్వడం మన అందరికీ తెలిసిన విషయమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చాడు కానీ ఇంతవరకు వర్గీకరణ చేయకుండానే వేలాది ఉద్యోగాలు ఇచ్చి మాదిగలను మాదిగ ఉపకులాలను మోసం చేశాడు వర్గీకరణ చేసిన తర్వాత ఉద్యోగాలు ఇచ్చి ఉంటే మాదిగ మాదిగ ఉపకులాల కు మేలు జరిగేది అని ఆయన అన్నారు ఎస్సీలలో 59 ఉప కులాలు ఉండగా అందులో మాస్టీన్ కులము ఒకటి కనుక మాకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలని మాస్టీన్ హక్కుల పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నాగెల్లి రాములు జిల్లా కోశాధికారి బత్తిని సతీష్ జిల్లా కన్వీనర్ గౌరవ అధ్యక్షులు నాగెల్లి పెదరాములు బత్తిని రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగలి బ్రహ్మయ్య సిద్దయ్య సంజీవ నవీను ప్రవీణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అల్పాహారం పండ్లు పంపిణీ

**ప్రజ్ఞాపురం ప్రసాద్ తృతీయ వర్ధంతి**
**వృద్ధులకు ఆసరాగా నిలవాలి**
**వృద్ధులు అనాథలు కారు**





**దేవరకొండ నీలగిరి వార్త**
నార్కట్పల్లికి చెందిన కీర్తిశేషులు ప్రజ్ఞాపురం ప్రసాద్ తృతీయ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు అక్కా బావలు కరుణాకర్ జ్యోతిలు ఆదివారం ఆశ్రమంలోని వృద్ధులకు సాయంత్రం అల్పాహారం పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ప్రసాద్ అక్క బావలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రింద తమ నుండి దూరమైన తమ్ముడు ప్రసాద్ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రతి సంవత్సరం వృద్ధులకు అనాధలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ నుండి దూరమైన ఆయన తమతో గడిపిన రోజులు జ్ఞాపకాలు పదిలంగా ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వృద్ధులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కాలిక్ వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తాం



**డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:**
తెలంగాణ రాష్ట్రములో 50% నుండి 60% వున్న బిసిలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని డిసిఎంఎస్ మాజి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరుగుతున్న బిసి గర్జన సభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి వెయ్యిమందితో వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరి జిల్లా కేంద్రం లో భారీ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలె విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో బిసిల రిజర్వేషన్ లను 33% నుండి 23% కు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు జనాభా ప్రాతిపదికన 42% రిజర్వేషన్ లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలలో ఇడబ్ల్యు ఎస్ కోటాను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన జివో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డెబ్బై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలు అనేక రంగాలలో దగా పడినారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం అనేకమంది బిసి నాయకులు ప్రాణ త్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని బిసిల రాజ్యాధికార సాధన కోసం బిసి సంఘాలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో బిసిలకు రాజ్యాధికారం సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, మీర్ అక్బర్, మాజి సర్పంచ్ మల్లయ్య, ముక్కాల సుమన్, లింగస్వామి, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కరుణాకర్, పగిళ్ల శరత్, శోభన్ గౌడ్, శ్రీకాంత్, లింగాల సైదులు, దోసకాయల ఫణి నాయుడు, బొమ్మగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో రేకుల షెడ్ నిర్మాణం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్ :**
మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో క్షేత్రపాలకుడైన శ్రీఆంజనేయ స్వామి వారి ఎదుట రేకుల షెడ్ సుమారు 4.50.000 రూపాయలతో దాతల సహకారంతో నిర్మించడం జరిగినది, రేకుల షెడ్ 60 అడుగుల పొడవు. 30 అడుగుల వెడల్పు 20 అడుగులు ఎత్తులో నిర్మాణం చేయడం జరిగింది.రేకుల షెడ్‌కి సహకరించిన ప్రతి ఒక్క దాతలకి పేరుపేరునా ఆలయం తరపున ప్రత్యేక ధన్యవాదాలు వీరికి శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వారి సంపూర్ణ శుభాశీస్సులు, ఈ కార్యక్రమంలోలి ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య. ధర్మకర్తలు:- తిపిరిశెట్టి హరీష్, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల



నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు, మెరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు ఆలయ సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో సమస్యలు పరిష్కారం

**విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే విద్యుత్తు దినోత్సవం**
**వినతులు అందించిన ప్రజలు**
**ప్రజల సమస్యలకు పరిష్కారం**
**దేవరకొండలో ఘనంగా విద్యుత్తు దినోత్సవం**



**దేవరకొండ నీలగిరి వార్త**
తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థలో ప్రతి సంవత్సరం అక్టోబర్ మూడు విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటారని దేవరకొండ డి ఈ ఏ డి ఏఈలు తెలిపారు. దేవరకొండ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల వినతులను స్వీకరించి పరిష్కరించారు .ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలోని ఒకటో వార్డులో స్తంభాలకు విద్యుత్తు వైర్లను ఏర్పాటు చేయాలని మదీనా మసీదు వరకు ఉన్న స్ట్రీట్ లైట్లు 24 గంటలు వెలుగుతున్నాయని, ఒకటో వార్డు నుండి స్మశాన వాటిక వరకు విద్యుత్తు పోలు ఏర్పాటు చేయాలని ఒకటో వార్డు కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు వినతులను అందించారు. వెంటనే స్పందించిన డి ఈ సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు . కొండ భీమనపల్లి డబల్ బెడ్ రూమ్ లకు విద్యుత్తు మీటర్లను ఏర్పాటు చేయాలని ఆ గ్రామ నాయకులు ఎర్ర ఆంజనేయులు వినతి పత్రాన్ని అం దించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు విని యోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న కార్తీక దీపోత్సవం



**నెలరోజులపాటు దేవాలయంలో కార్తీక పూజలు**
**భక్తుల గోత్రనామాలతో అర్చనలు**
**వైభవపేతంగా దీపోత్సవం**
**పెద్ద ఎత్తున హాజరవుతున్న దంపతులు**
**మహిళలు భక్తులు**
**దీపోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలి**
**దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత**

**దేవరకొండ నీలగిరి వార్త**
కార్తీక మాసం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాస ఆకాశ దీపోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ కన్నుల పండుగగా భక్తుల సమక్షంలో దీప కాంతులతో భక్తుల ఆరాధనతో కొనసాగిందని ఆయన పేర్కొన్నారు ప్రతిరోజు సాయంకాలం ఆరు గంటల 30 నిమిషాలకు ఆకాశ దీప కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం భక్తుల దంపతుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆకాశ దీప కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆకాశ దీప కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు మసన యాదగిరి పద్మలతోపాటు అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ , ముసిని అంజన్ , పగిడిమర్రి సతీష్ ,పున్న వెంకటేష్ నేత, ప్రధాన అర్చకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల మొదటి సోమవారం విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ సెల్



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ పిరమిడ్ కేంద్రం నందు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డిఇ శ్రీనివాసులు పాల్గొని వినియోగదారుల నుండి సమస్యలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి జమ్మిగడ్డలోని ఎస్ ఇ కార్యాలయం నందు కార్యాలయ పనివేళలలో కస్టమర్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించాలని అన్నారు. ప్రతి నెల మొదటి సోమవారం ఉదయం 10 గంటలనుండి గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఆన్ లైన్ ద్వారా నూతన కనెక్షన్ కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎవొ సత్యనారాయణ, ఎడిఇ శ్రీనివాస రావు, ఏఎవొ లింగయ్య, సిబ్బంది నజీర్, మల్లేష్, రమేష్, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# బస్ ఆన్ కాంట్రాక్ట్ చార్జీల తగ్గింపు

**దేవరకొండ నీలగిరి వార్త**
అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్టు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ప్రకటనలో తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్లకు 11 రూ,,ఎక్స్‌ప్రెస్ 7 రూ, డీలక్స్ 8 రూ, సూపర్ లగ్జరీ 6రూ మేర తగ్గించినట్లు తెలిపారు. శబరిమలకు, శుభ ముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను తీసుకొని క్షేమంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతి సోమవారం ఒకేరోజు పంచారామ దర్శనాల కొరకు ప్రతి ఆదివారం రాత్రి దేవరకొండ డిపో నుంచి ఏర్పాటుచేసిన ప్రత్యేక డీలక్స్ బస్సులు సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరిప్రదక్షిణ కొరకు 13 11.24 నాడు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి 14తేదిన కాణిపాక దర్శనం మరియు వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని, 15వతేదిన అరుణాచల గిరిప్రదక్షిణ దర్శనం పూర్తి చేసుకుని 16న ఉదయందేవరకొండడిపోకు చేరుకొనును. టికెట్టు ఛార్జి, మరిన్ని వివరాలకు 7382833031, 9666599890, 8790155040, 9848847419, 9959787725లను సంప్రదించగలరు.

# కార్తీకమాసంలో అన్నదానం చేయడం హర్షణీయం





**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
అత్యంత మహిమాన్వితమైన కార్తీక మాసములో అన్నదానం చేయడం ద్వారా భక్తులు అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందుతారని స్థానిక శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ బెలిదె శ్రీనివాసులు అన్నారు. కార్తీక మాసములో రెండవ రోజు శనివారం నాడు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం నందు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబరు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇతర స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ జ్యోతి దంపతులు, వారి కుమార్తెలు శ్రావణి, అపూర్వ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం నందు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జెపిటి స్వామి, సంకురిశెట్టి చంద్రశేఖర్, శ్రీనివాస రెడ్డి, పయిడిమర్రి కేశవులు, పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

# మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
సూర్యాపేట జిల్లా మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు నాగేల్లి కిష్టయ్య, రాష్ట్ర కన్వీనర్ నాగేల్లి నర్సయ్య ఆధ్వర్యంలో బుద్ధుల రమేష్ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం గాంధీపార్క్ లో జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దర్శనం రాములు మీడియాతో మాట్లాడుతూ మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి సంఘము అభివృద్ధిలో తన యొక్క కృషి సంఘంకి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అందుకు సంఘం సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులు నాగేల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగేల్లి నాగరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేల్లి సైదులు, కార్యదర్శి నాగేల్లి గోపి, కోశాధికారి నాగేల్లి రాములు, సహాయ కార్యదర్శి పొన్నాల అంజి, ప్రచార కార్యదర్శి నాగేల్లి మురళి, కన్వీనర్ బత్తిని సతీష్, గౌరవ అధ్యక్షులు దర్శనం లింగయ్య, దర్శనం వెంకన్న, గౌరవ సలహాదారులు నాగేల్లి యాదయ్య, నాగేల్లి వెంకన్న, నాగేల్లి రామారావు, కార్యవర్గ సభ్యులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పెళ్లిళ్లకు శుభకార్యాలకు అద్దె బస్సు ఛార్జీలు భారీగా తగ్గించిన టీజీఎస్ ఆర్టీసీ

**జహీరాబాద్ డిపో మేనేజర్ జాకిర్ హుస్సేన్ వెల్లడి**



**జహీరాబాద్ నీలగిరి వార్త 03:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అద్దె బస్సులు తీసుకునే వారికి శుభవార్త తెలిపిందని, పెండ్లిళ్ళకు, శుభకార్యాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకునే వారికి అద్దె ఛార్జీలు భారీగా తగ్గించిందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిపో మేనేజర్ జాకిర్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వారు తెలిపిన పూర్తి సమాచారం మేరకు గత రేట్లను పోల్చితే ప్రస్తుతం కి.మీ.కు పల్లెవెలుగు బస్సు పై 11 రూపాయలు, ఎక్స్‌ప్రెస్ బస్సు పై 7 రూపాయలు డీలక్స్ బస్సు పై 8 రూపాయలు సూపర్ లగ్జరీ బస్సు పై 6 రూపాయల మేర ఛార్జి లను తగ్గించినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా అయ్యప్ప స్వాముల శబరిమల యాత్రకు అద్దె బస్సులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా మీ యొక్క ప్రయాణ అవసరాలు, శుభకార్యాలకు, విహార యాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలని తెలియజేశారు. విద్యార్థుల విహార యాత్రల కొరకు బస్సు లను బుక్ చేసుకునే ప్రభుత్వ విద్యాసంస్థలయిన పాఠశాలలు, కళాశాలల కు 10% ప్రత్యేక రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు జహీరాబాద్ డిపో నందు గాని లేదా డిపో మేనేజర్ 9959226269, అసిస్టెంట్ మేనేజర్ 9494093486, బుకింగ్ ఇన్చార్జి 9849889912 లను ఫోన్ ద్వారా గాని సంప్రదించి వివరాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులను ఆదరిద్దాం మన ప్రయాణాన్ని సురక్షితం గా చేరుకుందాం అని సందేశాన్ని వారు ప్రయాణికులకు ఇచ్చారు.

# ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు




**జహీరాబాద్ నీలగిరి వార్త 03:** జహీరాబాద్ నియోజకవర్గ మండల కేంద్రంలో గల అహ్మద్ హాసిబుద్దీన్ వికార్ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆర్ సి పురంకి ఢిల్లీలో కౌమి ఉర్దూ శిక్షక్ సమస్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అహ్మద్ హాసిబుద్దీన్ వికార్‌కి జాతీయ ఉపాధ్యాయ అవార్డు పురస్కరించారు. గతంలో కూడా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడికి ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి పిపి రాథోడ్ పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సమస్త అధ్యక్షుడు వాసుల అలీ గుజ్జర్ మరియు ఉపాధ్యక్షుడు కుమార్ దాస్ రానా . ప్రొఫెసర్ నసీమ అక్బర్ శాంతి అరోరా తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ అయిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి

**జిల్లా రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి** హైదరాబాద్‌లోని నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా రాజకీయలపై సుదీర్గంగా చర్చించడం జరిగింది కష్టపడిన కార్యకర్తలుకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని వికారాబాద్ జిల్లా రాజకీయలపై తనకు పూర్తి అవగాహనా ఉన్నట్టు తెలిపారు తెలం గాణ ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ సహ కారంతో జిల్లా పూర్తి అభివృద్ధి చెందుతుంది అని దీమా వ్యక్తం చేసారు ఈ సందర్భంగా వారి వెంట సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్, యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షులుగా మాసూర్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త** రంగారెడ్డి జిల్లాలోని శేరీలింగంపల్లి అసేంబ్లి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షులు గా మసూర్ నాగరాజుని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు నియామక పత్రాం అందజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండేల దర్మేందర్ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ జిల్లా కార్యదర్శి బచ్చిగళ్ళ నితిన్ కిషోర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుతుంది

**సామ్రాజ్యవాద వ్యతిరేక దేశాల ఐక్యత శుభ పరిణామం**

**కాంగ్రెస్ పై అసంతృప్తి వ్యతిరేకంగా మారుతోంది**

**సీపీఐ (ఎం) ఖమ్మం టూటౌన్ 8వ మహాసభల్లో జిల్లా కార్యదర్శి నున్నా**






**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:** దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుతోందని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని తెలిపారు. స్థానిక మంచికంటి మీటింగ్ హాలులో ఆదివారం ఏర్పాటుచేసిన సీపీఐ (ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ 8వ మహాసభల్లో నున్నా ముఖ్యోపన్యాసం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద కుట్రపూరిత చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సోషలిస్ట్ దేశంగా ఉన్న క్యూబా పై ఆంక్షలు ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితి సూచిస్తున్నా అమెరికా పెడచెవిన పెడుతోందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరీని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అమెరికా డాలర్ కు దీటుగా బ్రిక్స్ దేశాల కూటమి ప్రత్యేక కరెన్సీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. సామ్రాజ్యవాద వ్యతిరేక కూటములు ఏకమవుతుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మోడీ చెబుతున్నట్టుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని నిలదీశారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని వారికి వ్యతిరేక చట్టాలను రూపొందిస్తున్నారని, మెజారిటీ హిందువులకు మైనారిటీలకు మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని తెలిపారు. దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు బలపడుతున్నాయని చెప్పారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తాం అన్న బిజెపి, గతంలో ఉన్న 303 ఎంపీ స్థానాలను కూడా కోల్పోయి 246 సీట్లకు పరిమితమైన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని చెప్పారు. అవకాశం ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. ఇంటిలిజెన్స్ రిపోర్టుల్లో సైతం కాంగ్రెస్ పై మొన్నటి వరకు అసంతృప్తిగా ఉన్న ప్రజానీకం వ్యతిరేకంగా మారుతోందని తెలిపారు. ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు, ఆడపడుచులకు రూ.2,500 భృతి, రైతు భరోసా, రైతురుణమాఫీ తదితర పథకాల విషయం లో కాం గ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరీతో వ్యవహరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అణచివేత ధోరణితో అధికారాన్ని కోల్పోయిందని, హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్‌కు పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చ రించారు. హామీల అమలులో నిర్లక్ష్యంపై పోరాటాలే శరణ్యమని ప్రజానీకం భావిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. గెలిచే పార్టీకే ఓటు వేసే సంప్రదాయం మొదలైందని, డబ్బులకు ఓట్లు అమ్ముకునే పరిస్థితి కమ్యూనిస్టులకు ఉండవద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్య యుతంగా నడుస్తున్న పార్టీ సీపీఐ (ఎం) అని పునరుద్ఘాటించారు. 'విజన్ 2020, వై నాట్ 175, సారు 'కారు' 16 ' అంటూ విర్రవీగిన పార్టీలు ఇప్పుడు ఏమ య్యాయి అని ప్రశ్నించారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే శ్రీలంకలో అక్కడ అధికార పార్టీ అనుసరించిన ఫలితంగానే ఆ దేశస్తులు కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టినట్లు వివరించారు. దోపిడీని కూలదోసి సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. మచ్చా సూర్యం అధ్యక్షతన జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ మహాసభల్లో కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నివేదిక సమర్పించారు. తిరిగి పార్టీ టూ కార్యదర్శి గా బోడపట్ల సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్య నారాయణ, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బి వి కే ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జబ్బర్ ,నవీన్ రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు , మెరుగు సత్యనారాయణ, మనోహర్, ప్రకాష్ , త్రీ టౌన్ సెక్రటరీ బి శ్రీనువాసురావు, అర్బన్ సెక్రటరీ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్స్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి** వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్ ను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందిస్తూ.. పేద ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ జోత్స్నలకు చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, మోముల రాజ్ కుమార్, లక్ష్మీ నివాస్ రాటి, మోనిగారి శేఖర్, గోపాల్ రెడ్డి, సంగప్ప, బందెప్ప గౌడ్, కే టి సంగప్ప, హాస్పటల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 7న జరిగే జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి



**ఎంసీపీ ఐ( యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త** మియాపూర్ ఎం ఎ నగర్ పార్టీ ఆఫీస్ లో ఎంసీపీ ఐ (యు )మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 07న జరిగే జాతీయ సెమినార్ సంబంధించిన కరపత్రాలనువిడుదల చేయడం జరిగింది. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య)ఎంసీపీ (యు )- రివాల్యూషనరి మార్క్ లిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ ఎం పి ఐ) ఆధ్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సి సి సి) సమావేశాలు 2024 నవంబర్ 5 6 7 తేదీలలో హైదరాబాద్ ఓంకార్ భవన్ బి ఎన్ హాల్లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ విశిష్టతను గుర్తింపు చేస్తూ నవంబర్ 7వ తేదీన సుందర విజ్ఞాన కేంద్రంలో బాగ్ లింగంపల్లిలో 10 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు- మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం -వామపక్ష కమ్యూనిస్టుల శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించడం జరుగుతుంది ఈ సెమినార్‌కు ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు, విద్యార్థి,యువజన మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని, త్యాగాలకు సమరశీల ఉద్యమాలకు ఆదర్శంగా బలోపేతం చేయుటకు అందరూ భారీ ఎత్తున కదిలి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జి లలిత,జి శివాని, ఎండి సుల్తానా బేగం, శంకర్, వి అనిత,బి అరుణ,కె రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమిద్దాం

**- చలో ఇంద్ర పార్క్ హైదరాబాద్ మహా ధర్నాను జయప్రదం చేయండి**

**- ఏ ఐ సి టి యు తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ యూనియన్ కార్యదర్శి కే చందు యాదవ్ పిలుపు**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త** జరుగు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలి ఆటో డ్రైవర్లకు 12000 రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీలు నెరవేర్చాలి నష్టపోయిన ఆటో డ్రైవర్ని ఆదుకుంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రవాణా శాఖ మంత్రి సందర్భాల్లో చెప్పడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయినా ఆదుకున్న దాఖలు లేవు హైదరాబాదు నగరంలో గత 11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ ఆయిల్ గ్యాస్ నిత్యవసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది ఈ మీటర్ చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటోమేటర్ చార్జీలు పెంచాలని కే చందు యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో అండ్ రవాణా రంగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతున్నాము.

# ప్రభుత్వవిప్‌కి పవర్ లూం కార్మికుల సమస్యలపై వినతి పత్రం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి** వేములవాడ నియోజకవర్గ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి పవర్ లూం కార్మికుల సమస్యలపై విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది వర్క్ టు ఓనర్ పథకాన్ని త్వరగతి న కార్మికులకు ఇవ్వాలని వర్క్ టు ఓనర్ షెడ్ లను గోదాములు గా గాని ఇతర ఇండస్ట్రీస్ కు గాని కేటాయించ వద్దని గత 4 సంవత్సరాల క్రితం నాటి వేతన ఒప్పందాన్ని నేటికి అమలు పరచని యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సంక్షేమాలన్ని కూడా కార్మికుల మరణాల వల్ల మాత్రమే వచ్చాయని యజమానులు గుర్తించాలని 2023 సంవత్సర 10% యారన్ సబ్సిడీ కార్మికులకు అందించాలని విజ్ఞాపన చేయడం జరిగింది ఇందులో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు పెంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ**




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త** ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ లో సెయింట్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయం అని , కాలనీ వాసులకు, చుట్టుపక్కల పేద ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం చాలా శుభపరిణామం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఇక్కడ ఉచితంగా రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో, వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పి ఏ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు .మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్‌లో సెయింట్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఇసాక్ లజర్స్, ప్రిన్సిపాల్ కమర్ జాన్ ఇసాక్, అక్తర్, మహమ్మద్ బేగ్, ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియే షన్ ప్రేసిడెంట్ మహమ్మద్ ఖాసీం , సర్ఫరాజ్ మోహినుదుద్దీన్, అమీర్ , ఫజల్, షేక్ అస్లాం ,రఫీక్, షబీర్ మరియు వైద్య సిబ్బంది , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికులు ఏకమై మన సంక్షేమ మండలిని సంక్షేమ పథకాలను కాపాడుకోవాలి: కమల ఐలన్న



నీలగిరి వార్త

కామారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలోని సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ గారి ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కమల ఐలన్న గారి అధ్యక్ష భావన నిర్మాణ రంగాల కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ గారు మాట్లాడుతూ కమల ఐలన్న గారి నాయకత్వంలో గత 25 సంవత్సరాల నుండి కార్మికుల సమస్యల పైన ఉద్యమాలు చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పైన ఉద్యమాలు చేస్తూ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు వ్యవస్థాపక అధ్యక్షులు కమల ఐలన్న గారు మాట్లాడుతూ కార్మికులు అందరూ ఏకం కావాలి అని మనకు తెలియకుండా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రైవేట్ కంపెనీలోకి అప్పగించడం జరుగుతుందని దానికి మేము అడ్డుకున్నామని కానీ రాబోయే రోజుల్లో మేము విచ్చలవిడిగా ఉంటే మన సంక్షేమ పథకాలు ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తారని కార్మికులు అందరూ ఏకమై ఉండాలని కార్మిక సంఘానికి బలపరచాలని అనవసర పథకాల తెచ్చి 2600 కోట్ల రూపాయలు వృధా చేయడం జరిగిందని సిఎస్సి హెల్త్ క్యాంప్ కార్మికులకు రక్త పరీక్షలు పేరుపైన ఐఐటి డెవలప్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ చెబుతూ మన సంక్షేమ పథకాల కొరకు ఉన్న డబ్బులను వృధా చెయ్యడం జరుగుతుందని అదేవిధంగా సంక్షేమ మండలి లో అనర్హులు వ్యక్తులు సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందని నిజమైన కార్మికులకు సభ్యత్వాలు లేవని చాలా మట్టుకు కార్మికులకు సంక్షేమ పథకాల గురించి తెలియక పోవడం వలన సభ్యత్వాలు తీసుకోవడం లేదు అని తెలపడం జరిగింది 9 రంగాల కార్మికులు ఏకం కావాలని కామారెడ్డి జిల్లా అడక్ కమిటీ నియమించడం జరిగింది అడక్ కమిటీ కన్వీనర్ గా పయ్యావుల శ్రీను గారిని కో కన్వీనర్లుగా ప్రత్తిడి బ్రహ్మారెడ్డి, అబ్దుల్ రజాక్, పిట్ల రాజు, తన్నీరు చిరంజీవి, అల్లూరి, మొహమ్మద్ షాదూల్, మొహమ్మద్ సజ్జాద్, గొర్రె రాములు, రాములు, రవి, శ్రీకాంత్, నారాయణ, ప్రవీణ్, లింగం, గార్లని నియమించడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో ఈనెల 18 సోమవారం నాడు జిల్లా నాలుగవ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు మరి కార్మికుల సమస్యల పైన కూడా తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశములో వివిధ మండలాల కార్మికులు కార్మిక నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే కార్తీక దీపోత్సవం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ఆహ్వానించిన ఈఓ వినోద్ రెడ్డి**

**రాజన్న సన్నిధి లో సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ఆహ్వానించిన ఈఓ**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర దేవాదాయ శాఖ వారి ఆదేశాలతో రాజన్న ఆలయ ప్రాంగణంలో సామూహిక దీపోత్సవం సందర్భంగా నేటి నుండి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ఈఓ కె వినోద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమాశంకర్ ప్రధాన అర్చక చంద్రగిరి శరత్ తమ్మలి ముఖ్య అర్చక కట్కూరి వెంకన్న పర్యవేక్షకుకు వరి నర్సయ్య అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.

# కార్తీకమాస ప్రత్యేక పూజలు ప్రారంభం



నీలగిరి వార్త

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ఆవరణలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలకు కార్తీక మాస ప్రత్యేక సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఎన్ని రోజులపాటు పూజలు నిర్వహించనున్నట్లు అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు ప్రత్యేకపూజలు ప్రారంభమవుతాయని ,పూజలో పాల్గొనే భక్తులకు అభిషేకాలకు సంబంధించిన పూజా సామాగ్రిని ఆలయ కమిటీ తరఫునఉచితంగాఅందించనున్నట్లు వారుపేర్కొన్నారు.బాన్సువాడ పట్టణంలోని భక్తులు, హిందూ బంధువులందరూ పెద్దసంఖ్యలో హాజరై,ఈసదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు తేలుకుంట్ల శ్రీధర్ గుప్తా తో పాటు మాత స్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వచ్చేది ఎప్పుడు.. అప్పుల పాలు అయినా మాజీ సర్పంచ్‌లు

**- నవాబుపేట్ మండల మాజీ సర్పంచుల హరి గోస**

**- అప్పులు తెచ్చి పనులు చేపిస్తే... తిప్పలు పడుతున్నామంటున్న సర్పంచ్‌లు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

తెలంగాణ అభివృద్ధికి పల్లె సిమలే పట్టు కొమ్మలు. తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించాలంటె గ్రామ స్వరాజం తప్పని సరి అంటూ నొక్కి చెప్పిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలకు నేటి పాలకులు తిలోదకాలు దిద్దుతున్నారు. రాజకీయ పార్టీల మధ్య పోటీ గ్రామాలను తిరోగమన దిశలో పయాణించేటట్లు చేస్తున్నాయి. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు విషయంలో పూర్తిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. నిధులకోసం సర్పంచ్ లు ఎదుర్కొంటున్న బాధ వర్ణనాతీతం. పదవీ కాలం పూర్తి అయి ఆరు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో మాజీ సర్పంచ్ లు తీవ్ర మనో వేదనకు గురి అవుతున్నారు. సర్పంచ్ గా గ్రామంలో పేరు ప్రఖ్యాతలు ఉద్ధరిద్దామనుకుంటే తాము చివరికి అప్పుల ఊబిలో కూరుకు పోయామని విల విల లాడుతున్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయితీ సర్పంచ్ తాము ఖర్చు పెట్టిన సొమ్ములు చెల్లించే ఊసు ఎత్తక పోవడంతో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు. ఒక్కొక్క మాజీ సర్పంచ్ కి ఐదు నుంచి పది లక్షల వరకు బకాయిలు రావలసి ఉంది. మూడువంతులకు పైగా సర్పంచులు అప్పులు తీసుకు వచ్చి పనులు చేసిన సంఘటనలు ఉన్నాయని ఆయా గ్రామాల సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి నుంచి వచ్చిన సర్పంచులు బకాయిలు రాక పోవడంతో ఆస్తులు అమ్మి అప్పు తీర్చిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయక పోవడం గ్రామ పంచాయితీల నిర్వహణ కష్టంగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొద్ది పాటి నిధులు కార్మికుల జీతాలకు, ఇతర చిన్న చిన్న పాటి పనులకు సరి పోయాయి.కేంద్ర ప్రభుత్వం గతంలో నేరుగా గ్రామ పంచాయితీలకు ఇచ్చిన సొమ్ములు సైతం నిలిపి వేసింది.

**పెండింగ్ బకాయిలు రావలసి ఉంది సర్పంచుల ఆవేదన...**

ప్రభుత్వం సకాలం లో చేపట్టిన పనులకు బిల్లులు వస్తాయనే ఉద్దేశం తో పనులు చేయడం జరిగిందన్నారు . పది లక్షలు వరకు బిల్లులు రావలసి వుంది,మరో నాలుగు లక్షల వరకు మంచి నీటి పంపుల మరమ్మత్తు లకు, విద్యుత్ బల్బుల కొనుగోళ్లు ఇతర చిన్న చిన్న పనులకు ఖర్చు చేసిన సొమ్ము రావలసి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్ లను ఆదుకోవాలని కోరారు.

**అప్పులోళ్లు ఇంటిచుట్టూ తిరుగుతున్నారు , ఎక్ మామిడి మాజీ సర్పంచ్ మొహమ్మద్ రఫీ,**

గ్రామ పంచాయతీ నిర్వహణ కోసం అండర్ డ్రైనేజ్ కోసం 30 లక్షల రూపాయలు , మోటర్ రిపేరింగ్ కొరకు 10 లక్షల రూపాయలు, సీసీ రోడ్డు కోసం 50 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ మూడు సంవత్సర లైన అయినా ఎంబి రికార్డు కాలేదు , ప్రభుత్వం ద్వారా నిధులు రాకపోవడంతో సతమతమవుతు న్నామన్నారు. తమ ఇంటి చుట్టూ అప్పు ఇచ్చినవారు వసూళ్ల కోసం తిరగడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వం ద్వారా రావాల్సిన గ్రామపంచాయతీ నిధులను తక్షణమే విడుదల చేయాలి మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు.



# పోస్టర్‌ని ఆవిష్కరించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్రకో కన్వీనర్

**ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించు అండర్ 11మరియు 13 సింగిల్స్ డబుల్స్ విభాగంలో పోస్టర్‌నీ ఆవిష్కరించిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా నవంబర్ 14 ,15,16 తేదీల్లో ఆర్ =3 (ఎస్ జోన్) బ్యాడ్మింటన్ అకాడమీ నాగోల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు లక్షా యాభై వేల రూపాయల చెక్కును అందజేయనున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ బస్కర్, వికాస్



హర్ష యాదవ్, రమేశ్ పిల్లలమర్రి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో కార్తీక మాస శోభ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీకమాస పర్వదినం సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. రాజన్న సన్నిధి గుండం లో స్నానాలు చేసి ప్రత్యేక దర్శనాలు రాజన్నకు ప్రీతికరమైన కోడె మొక్కను భక్తులు అధిక సంఖ్యలో చెల్లించుకున్నారు కార్తీక మాసం నేపథ్యంలో మహిళా భక్తులు రావిచెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి మా యొక్క కుటుంబాన్ని చల్లగా చూడు అంటూ భక్తులు వేడుకున్నారు హరిహర క్షేత్రమైనటు వంటి రాజన్న ఆలయంలో రాజరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు శ్రీ రాజరాజేశ్వర దేవస్థానము ఆదివారం రోజున శ్రీస్వామి వారిని 60.256మంది భక్తులు దర్శించుకున్నారు అని ఆలయ అధికారులు తెలిపారు.



# వేములవాడ పట్టణంలో ముగ్గురిపై కుక్కల దాడి



**రోజు రోజుకు రెచ్చిపోతున్న కుక్కలు పట్టించుకోని అధికారులు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలో ఆదివారం రోజన ముగ్గురిపై కుక్క దాడి చేసి గాయపరిచింది వెంటనే స్థానికులు కుక్కను కర్రతో కొట్టి చంపేశారు కుక్కల దాడిలో గాయపడ్డ వారు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వేములవాడ పట్టణంలో మనుషుల పై దాడి చేస్తూ గాయపరుస్తున్న కుక్కలను గుర్తించి వాటిని చంపేసి అయినా లేదా వేరే గుట్టల గాని అడవిలో గాని విడిచి పెట్టాలని స్థానికులు ప్రజలు తెలిపారు పిల్లల్ని బయటకు పంపాలంటే భయంతో ఇంటికి వచ్చేదాకా భయపడుతూనే ఉంటున్నాము ప్రజలు తెలిపారు. గత వారం కింద వేములవాడ పట్టణంలో



భవాని నగర్ ముగ్గురిని కుక్కలు గాయపరిచాయని ఇప్పటికైనా కరిచే కుక్కలను గుర్తించి వాటిని ఆ వీధిలో నుండి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఈ సందర్భంగా మదన్ మోహన్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లల్ని అందించకుండా మత్స్య కారులను మోసం చేసింది. రేవంత్ రెడ్డి మస్తకారులకు నాణ్య మైన చేప పిల్లల అందించాలని అధికారులకి తెలియ జేశారు. నా వంతుగా ప్రతి మండల కేంద్రంలో చేపల మార్కెట్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

# పొతంగల్‌లో వాలీబాల్ టోర్నీ ప్రారంభం



నీలగిరి వార్త

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో పి. ఎస్. ఆర్... కె. బి.ఆర్... వాలీబాల్ టోర్నమెంట్ను మాజీ జడ్పీటిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూ ప్పల శంకర్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ రెండురోజులపాటు కొనసాగుతుందని ఆర్గనైజర్లు పేర్కొన్నారు. విజేతకు ప్రథమ బహుమతిగా 11, 1 11, రన్నర్ కు ద్వితీయ బహుమతిగా 5,5 55, రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, విండో చైర్మన్ శాంతిశ్వర్ పటేల్, వాలీబాల్ క్రీడాకారులు, అభిమానులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



నీలగిరి వార్త

మాక్లూర్ కేంద్రములో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యములో మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భముగా సైబర్ నేరాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మత్తుపదార్థలకు దూరంగా యుండి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించాలని హెల్మెట్ దరించడం వలన చాలావరకు ప్రాణాప్రాయం నుండి రక్షించుకోవచ్చని తెలియజేశారు. తాగి వాహనాలు నడిపిస్తే బారి జరిమానాలతో పాటు జైలు శిక్ష ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య, కానిస్టేబుల్స్ వీడిసి కమిటి, గ్రామ పెద్దలు యువకులు ఉన్నారు .